www.sakshieducation.com

# EAMCET 2012 Medicine Question Paper

D

Time : 3 Hours | Marks : 160

**Instructions :**

(i) Each question carries *one* mark.

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with HB pencil, the corresponding digit 1, 2, 3 or 4 in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.

దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1, 2, 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల పేటికను HB పెన్సిల్‌తో నల్లగా చేయవలెను.

---

## BOTANY

**1.** Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Henry Dixon | (I) Bioelectrical responses |
| (B) Slatyer and Taylor | (II) Cohesion-Tension theory |
| (C) Levitt | (III) Active proton concept |
| (D) J.C. Bose | (IV) Water potential |
| | (V) Term 'Physiology' |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) హెన్రీ డిక్సన్ | (I) జీవ విద్యుత్ ప్రతి చర్యలు |
| (B) స్లేటర్, టైలర్ | (II) సంసంజన-తన్యతా సిద్ధాంతం |
| (C) లెవిట్ | (III) సక్రియా ప్రోటాను భావన |
| (D) జె.సి. బోస్ | (IV) నీటి శక్మం |
| | (V) 'ఫిజియాలజీ' అనే పదం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (I) | (IV) | (II) |
| (2) | (V) | (II) | (I) | (III) |
| (3) | (II) | (IV) | (III) | (I) |
| (4) | (II) | (III) | (IV) | (V) |

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

2. If the number of stomata is 30 and the epidermal cells are 120 per unit area of a leaf, then the stomatal index is
ఒక పత్రంలో ఒక ప్రమాణ వైశాల్యంలో పత్ర రంధ్రాల సంఖ్య 30 మరియు బాహ్య చర్మ కణాల సంఖ్య 120 అయినప్పుడు పత్రరంధ్ర సూచిక
(1) 0.02 (2) 0.05
(3) 0.2 (4) 0.5

3. Study the following lists
ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I (Element) | List-II (Component co-factor) |
|---|---|
| (A) Magnesium | (I) Energy currency of the cell |
| (B) Sulphur | (II) Enzyme catalysing biological nitrogen fixation |
| (C) Phosphorus | (III) Enzyme catalysing phosphorylation of glucose |
| (D) Molybdenum | (IV) Enzyme catalysing decarboxylation of oxalosuccinic acid |
| | (V) Amino acid coded by AUG |

| జాబితా-I (మూలకం) | జాబితా-II (అనుఘటకం సహకారకం) |
|---|---|
| (A) మెగ్నీషియమ్ | (I) కణ శక్తి రూపం |
| (B) సల్ఫర్ | (II) జీవ నత్రజని స్థాపనలో ఉత్ప్రేరకంగా పనిచేసే ఎన్‌జైమ్ |
| (C) ఫాస్ఫరస్ | (III) గ్లూకోస్ ఫాస్ఫారిలేషన్‌లో ఉత్ప్రేరకంగా పనిచేసే ఎన్‌జైమ్ |
| (D) మాలిబ్డినమ్ | (IV) ఆక్సాలోసక్సినిక్ ఆమ్లం డీకార్బాక్సిలేషన్‌లో ఉత్ప్రేరకంగా పనిచేసే ఎన్‌జైమ్ |
| | (V) AUGతో సంకేతించబడే అమైనో ఆమ్లం |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (I) | (III) | (IV) | (V) |
| (2) | (III) | (V) | (I) | (II) |
| (3) | (II) | (I) | (V) | (III) |
| (4) | (V) | (IV) | (III) | (II) |

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

D

4. Identify the wrong statement

(1) ATPase serves as a proton-translocating carrier protein
(2) Proton motive force drives the uniport
(3) Azides inhibit the process of respiration
(4) The movement of $NO_3^-$ ions in co-transport is against their own concentration gradient

సరికాని వ్యాఖ్యను గుర్తించండి

(1) ATPఏజ్ ప్రోటాన్-రవాణా వాహక ప్రోటీన్‌గా తోడ్పడుతుంది
(2) ప్రోటాన్ మోటివ్ బలం యూనీపోర్ట్‌ని నడిపిస్తుంది
(3) అజైడ్‌లు శ్వాసక్రియ ప్రక్రియను నిరోధిస్తాయి
(4) సహ రవాణాలో $NO_3^-$ అయాన్‌ల రవాణా సొంత గాఢతా ప్రవణతకు వ్యతిరేకంగా జరుగుతుంది

---

5. A scientist took 8 molecules of cytosolic aldolase into an enzyme reaction mixture to study its activity. After ten minutes of enzyme reaction, 60% of its substrate was found converted into 2400 molecules of products. Then what is the TON of aldolase and number of substrate molecules left over in the reaction mixture ?

ఒక శాస్త్రవేత్త ఎన్‌జైమ్ క్రియాశీలతను అధ్యయనం చేయడానికి 8 అణువుల కణద్రవ్యపు ఆల్డొలేజ్ ఎన్‌జైమ్‌ను ఎన్‌జైమ్ చర్యా మిశ్రమంలోకి తీసుకొన్నాడు. పది నిమిషముల తరువాత 60% అధస్థపదార్థం 2400 అణువుల ఉత్పన్నాలుగా మారుతుందని కనుగొన్నాడు. అయితే ఆల్డొలేజ్ ఎన్‌జైమ్ యొక్క TON మరియు ఎన్‌జైమ్ చర్యా మిశ్రమంలో మిగిలి ఉన్న అధస్థపదార్థం అణువుల సంఖ్య ఎంత?

(1) 15, 800
(2) 30, 1440
(3) 15, 1280
(4) 30, 960

---

6. If 9 ATP and 6 NADPH are utilized for photosynthetic carbon assimilation through Calvin cycle, what would be the ratio of Erythrose 4-phosphate, xylulose 5-phosphate and Ribulose 5-phosphate molecules formed as intermediates in regeneration phase of Calvin cycle ?

కాల్విన్ వలయం ద్వారా కిరణజన్య సంయోగక్రియ కర్బన స్వాంగీకరణకు 9 ATP, 6 NADPH అణువులు వినియోగింపబడినచో, కాల్విన్ వలయం పునరుత్పత్తి దశలో మాధ్యమాలుగా ఏర్పడే ఎరిత్రోస్ 4-ఫాస్ఫేట్, జైలులోస్ 5-ఫాస్ఫేట్ మరియు రైబులోస్ 5-ఫాస్ఫేట్ అణువుల నిష్పత్తి ఎంత?

(1) 1 : 2 : 3
(2) 3 : 1 : 2
(3) 2 : 3 : 1
(4) 2 : 2 : 1

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com



7. The number of water molecules formed when ten electrons move from mitochondrial NADH molecules through the components of electron transport system to molecular oxygen is

మైటోకాండ్రియల్ NADH అణువుల నుండి పది ఎలక్ట్రాన్‌లు ఎలక్ట్రాన్ రవాణా వ్యవస్థ అనుఘటకాల ద్వారా అణు ఆక్సిజన్‌కు రవాణా చేయబడినప్పుడు ఏర్పడే నీటి అణువుల సంఖ్య

(1) 5 (2) 20
(3) 10 (4) 15

---

8. The amino acid binding site of tRNA is

(1) 5′ end (2) Anticodon
(3) 3′ end (4) DHU arm

tRNAలో అమైనో ఆమ్లం బంధిత ప్రదేశం

(1) 5′ కొన (2) ప్రతిసంకేతం
(3) 3′ కొన (4) DHU బాహువు

---

9. Two different plants associated with the discovery of two different phytohormones having common biosynthetic precursor exhibit one of the following character each

(I) Versatile anthers (II) Compound spadix
(III) Pentalocular ovary (IV) Trifoliate compound leaves

ఒకే జీవ సంశ్లేషణ పూర్వగామిని కలిగియున్న రెండు భిన్న ఫైటోహార్మోన్‌లను కనుగొనుటతో సంబంధం కలిగియున్న రెండు భిన్న మొక్కలు ప్రదర్శించే ఒక్కొక్క లక్షణం

(I) బిందుపథ సంయోజిత పరాగకోశాలు (II) సంయుక్త స్పాడిక్స్
(III) పంచబిలయుత అండాశయం (IV) త్రిదళయుత సంయుక్త పత్రాలు

The correct answer is

ఇది సరియైన జవాబు

(1) (I), (IV) (2) (II), (III)
(3) (II), (IV) (4) (I), (III)

---

Rough Work



www.sakshieducation.com

D

10. Find out the correct combination concerning the components of photosynthetic electron transport, location in relation to thylakoid and action

(I) OEC — Lumen side — Water reduction
(II) Plastocyanin — Lumen side — Electron transfer from cytochrome f to PSI
(III) Ferredoxin — Stroma side — Reduction of $NAD^+$ to NADH
(IV) Cytochrome complex — Integral protein — Transfer electrons from $PQH_2$ to PC

కిరణజన్య సంయోగక్రియ సంబంధిత ఎలక్ట్రాన్ రవాణాలోని అనుఘటకాలను థైలకాయిడ్‌లకు సాపేక్షంగా వాటి స్థానం మరియు వాటి చర్యకు సంబంధించిన సరియైన మేళవింపును గుర్తించండి

(I) OEC — ల్యూమెన్ వైపు — నీటి క్షయకరణం
(II) ప్లాస్టోసయనిన్ — ల్యూమెన్ వైపు — సైటోక్రోమ్ f నుండి PSIకు ఎలక్ట్రాన్ రవాణా
(III) ఫెర్రిడాక్సిన్ — ఆవర్ణిక వైపు — $NAD^+$ను NADHగా క్షయకరణ
(IV) సైటోక్రోమ్ సంక్లిష్టం — అంతర్గత ప్రోటీన్ — $PQH_2$ నుండి PCకి ఎలక్ట్రాన్‌ల రవాణా

The correct answer is
ఇది సరియైన జోడింపు

(1) (I), (IV) (2) (II), (IV) (3) (II), (III) (4) (I), (III)

---

11. Study the following lists
ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

**List-I**
(A) Colony hybridization
(B) Gel electrophoresis
(C) Gradient centrifugation
(D) Polymerase chain reaction

**List-II**
(I) Transfer of recombinant DNA into a host cell
(II) Selection of cells containing the desired gene
(III) Separation of DNA fragments
(IV) Purification of DNA
(V) Gene cloning in thermocycler

**జాబితా-I**
(A) కాలనీ హైబ్రిడైజేషన్
(B) జెల్ ఎలక్ట్రోఫోరిసిస్
(C) ప్రవణత కేంద్రాపసరణ
(D) పాలిమరేజ్ శృంఖల చర్య

**జాబితా-II**
(I) పునః సంయోజక DNAని ఆతిథేయిలోకి బదిలీ చేయుట
(II) వాంఛనీయ జన్యువును కలిగిన కణాల వరణం
(III) DNA ఖండితాలను వేరు చేయుట
(IV) DNAని శుద్ధి చేయుట
(V) థర్మోసైక్లర్ ద్వారా జన్యుక్లోనింగ్

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (V) | (II) |
| (2) | (IV) | (V) | (II) | (III) |
| (3) | (II) | (III) | (IV) | (V) |
| (4) | (I) | (II) | (III) | (IV) |

---

Rough Work



SAKSHI

www.sakshieducation.com

**D**

12. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Transgenic potato | (I) Resistant to *Phytophthora* |
| (B) Transgenic golden rice "Taipei" | (II) Bruise resistant |
| (C) Transgenic tomato "Flavr Savr" | (III) Resistant to insects |
| (D) Transgenic papaya | (IV) Rich in vitamin—A |
| | (V) Resistant to ring spot virus |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) జన్యు పరివర్తిత బంగాళదుంప | (I) ఫైటాఫ్థోరా నిరోధకత |
| (B) జన్యు పరివర్తిత గోల్డెన్ వరి 'తైపీ' | (II) పగుళ్ళు నిరోధకత |
| (C) జన్యు పరివర్తిత 'ఫ్లైవర్ సెవర్' టొమాటో | (III) కీటక నిరోధకత |
| (D) జన్యు పరివర్తిత బొప్పాయి | (IV) విటమిన్-ఎ అధికం |
| | (V) రింగ్ స్పాట్ వైరస్ నిరోధకత |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (IV) | (II) | (III) |
| (2) | (I) | (IV) | (II) | (V) |
| (3) | (I) | (IV) | (II) | (III) |
| (4) | (I) | (IV) | (III) | (II) |

---

13. W.L. Johannsen conducted pure line selection experiments on one of the bean varieties. Which of the following characters are associated with this plant ?

(I) Cup shaped thalamus
(II) Odd sepal is anterior in position
(III) Actinomorphic flowers
(IV) Axile placentation

W.L. జోహాన్సెన్ ఒక రకం చిక్కుడు మీద శుద్ధవంశక్రమ వరణం ప్రయోగాలు జరిపాడు. ఈ క్రిందివానిలో ఈ మొక్కకు సంబంధం ఉన్న లక్షణాలు ఏవి?

(I) గిన్నె వంటి ఆకార పుష్పాసనం
(II) బేసి రక్షక పత్రం పూర్వాంతంలో ఉంటుంది
(III) సౌష్ఠవయుత పుష్పాలు
(IV) స్తంభ అండన్యాసం

The correct combination is

ఇది సరియైన మేళవింపు

(1) (I), (III) (2) (II), (IV) (3) (I), (II) (4) (III), (IV)

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com



14. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Penicillin | (I) Glycoprotein |
| (B) Interferon | (II) Meat tenderizer |
| (C) Cytoplasmic polyhedrosis virus | (III) Antibiotic |
| (D) Protease | (IV) Leather softner |
| | (V) Biopesticide |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) పెనిసిలిన్ | (I) గ్లైకోప్రోటీన్ |
| (B) ఇంటర్‌ఫెరాన్ | (II) మాంసాన్ని మృదుత్వం చేసేది |
| (C) సైటోప్లాస్మిక్ పాలిహెడ్రోసిస్ వైరస్ | (III) సూక్ష్మజీవనాశక ఔషధం |
| (D) ప్రోటియేజ్ | (IV) తోళ్ళను మెత్తబరచడం |
| | (V) బయోపెస్టిసైడ్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (IV) | (I) |
| (2) | (II) | (IV) | (I) | (V) |
| (3) | (III) | (I) | (V) | (IV) |
| (4) | (I) | (II) | (III) | (V) |

SAKSHI

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

D

15. Study the following and identify the wrong statement

(1) The probability of homozygous dwarf progeny formed in a cross involving TT × TT parents is zero

(2) The probability of homozygous dwarf progeny formed in a cross involving TT × Tt parents is 0·75

(3) The probability of heterozygous tall progeny formed in a cross involving TT × tt parents is 0·5

(4) The probability of homozygous tall progeny formed in a cross involving TT × TT parents is one

ఈ క్రిందివానిని అధ్యయనం చేసి సరికాని వ్యాఖ్యను గుర్తించండి

(1) TT × TT జనక మొక్కలు పాల్గొనే సంకరణంలో ఏర్పడే సమయుగ్మజ పొట్టి లక్షణం గల సంతతి సంభావ్యత సున్నా

(2) TT × Tt జనక మొక్కలు పాల్గొనే సంకరణంలో ఏర్పడే సమయుగ్మజ పొట్టి మొక్కల సంతతి సంభావ్యత 0·75

(3) TT × tt జనక మొక్కలు పాల్గొనే సంకరణంలో ఏర్పడే విషమయుగ్మజ పొడవు లక్షణం గల సంతతి సంభావ్యత 0·5

(4) TT × TT జనక మొక్కలు పాల్గొనే సంకరణంలో ఏర్పడే సమయుగ్మజ పొడవు మొక్కల సంతతి సంభావ్యత ఒకటి

---

16. When cells of a 15-celled filament of *Spirogyra affinis* participate in indirect lateral conjugation, the maximum possible number of zygospores produced is

15 కణాలు కలిగిన స్పైరోగైరా అఫినిస్ తంతువులోని కణాలు పరోక్ష పార్శ్వ సంయుగ్మంలో పాల్గొంటే గరిష్ఠంగా ఏర్పడే సంయుక్త సిద్ధబీజాల సంఖ్య ఎంత వరకు ఉండవచ్చును

(1) 7 (2) 15 (3) 8 (4) 14

---

17. Which one of the following parts is different from others with reference to ploidy number in *Cycas* ?

(1) Perisperm (2) Nucellus (3) Seedcoat (4) Endosperm

సైకస్‌లో క్రోమోసోముల సంఖ్యాస్థితి సంబంధపరంగా ఈ క్రింది భాగాలలో ఏ భాగం ఇతర భాగాలతో విభేదిస్తుంది?

(1) పరిచ్ఛదం (2) అండాంతః కణజాలం

(3) బీజకవచం (4) అంకురచ్ఛదం

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

18. The correct condition among the following with reference to sexual reproduction in *Rhizopus stolonifer* is

(1) '+' × '+' = zygospore (2) '+' × '–' = zygospore

(3) '–' × '–' = zygospore (4) '+' × '–' = No zygospore

క్రింది వానిలో రైజోపస్ స్టోలనిఫెర్ లైంగిక ప్రత్యుత్పత్తికి చెందిన సరియైన స్థితి

(1) '+' × '+' = సంయుక్త సిద్ధబీజం ఏర్పడుతుంది (2) '+' × '–' = సంయుక్త సిద్ధబీజం ఏర్పడుతుంది

(3) '–' × '–' = సంయుక్త సిద్ధబీజం ఏర్పడుతుంది (4) '+' × '–' = సంయుక్త సిద్ధబీజం ఏర్పడదు

---

19. Identify the correct pair of characters with reference to *Pteris*

(I) Neck canal cell is uninucleated

(II) Stem grows vertically in the soil

(III) Apogamously produced sporophytes are haploids

(IV) Open dichotomous venation in leaflets

టెరిస్ సంబంధపరంగా సరియైన లక్షణాల జతను గుర్తించండి

(I) కంఠకుల్యాకణం ఏక కేంద్రకయుతం

(II) కాండం నేలలో నిలువుగా పెరుగుతుంది

(III) సంయోగబీజ రాహిత్యంగా ఉత్పత్తి అయిన సిద్ధబీజదాలు ఏక స్థితికాలు

(IV) పత్రకాలలో వివృత ద్విభాజీ ఈనెల వ్యాపనం

The correct answer is

ఇది సరియైన జవాబు

(1) (I), (III) (2) (II), (IV) (3) (I), (II) (4) (III), (IV)

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

20. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) *Corynebacterium glutamicum* | (I) Flexibility in shape |
| (B) *Halobacterium* | (II) Mineralization |
| (C) *Cristispira* | (III) Lysine |
| (D) *Bacillus mycoides* | (IV) Gas vacuoles |
| | (V) Parasite on bacteria |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) కొరినేబాక్టీరియమ్ గ్లుటామికమ్ | (I) ఆకారంలో నమ్యత |
| (B) హాలోబాక్టీరియమ్ | (II) ఖనిజీకరణ |
| (C) క్రిస్టిస్పైరా | (III) లైసీన్ |
| (D) బాసిల్లస్ మైకాయిడీస్ | (IV) వాయురిక్తికలు |
| | (V) బాక్టీరియమ్‌ల మీద పరాన్నజీవి |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (I) | (III) | (V) |
| (2) | (V) | (II) | (III) | (IV) |
| (3) | (II) | (V) | (IV) | (I) |
| (4) | (III) | (IV) | (I) | (II) |

Rough Work



www.sakshieducation.com

SAKSHI

www.sakshieducation.com

D

21. Which of the following requires lysozyme for lytic cycle of viruses ?
(1) Adsorption phase
(2) Eclipse phase
(3) Penetration phase
(4) Latent phase

ఈ క్రిందివానిలో వైరస్‌ల లైటిక్ చక్రంలో లైసోజైమ్ అవసరం దేనికి ఉంటుంది?
(1) అధిశోషణ దశ
(2) గ్రహణ దశ
(3) ప్రవేశం దశ
(4) గుప్త దశ

22. Study the following lists
ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Agar-Agar | (I) *Saccharomyces* |
| (B) Biofertilizers | (II) Basidiomycotina |
| (C) Mushrooms | (III) Red algae |
| (D) B-Vitamins | (IV) Blue green algae |
| | (V) Vibrio |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) జున్ను గడ్డి | (I) శాఖరోమైసిస్ |
| (B) జీవ ఎరువులు | (II) బెసిడియోమైకోటినా |
| (C) పుట్ట గొడుగులు | (III) ఎరుపురంగు శైవలాలు |
| (D) బి-విటమిన్‌లు | (IV) నీలి ఆకుపచ్చ శైవలాలు |
| | (V) విబ్రియో |

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (II) | (I) |
| (2) | (V) | (I) | (IV) | (II) |
| (3) | (II) | (III) | (V) | (IV) |
| (4) | (IV) | (II) | (III) | (V) |

Rough Work



www.sakshieducation.com

**D**

23. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Food storing condensed branches develop in the axils of bracts on the inflorescence | (I) *Oxalis* |
| (B) A group of bulbils arises from the ground level at the apex of tuberous root | (II) *Bulbophyllum* |
| (C) Bulbils develop from the axils of leaves | (III) *Agave americana* |
| (D) One or more internodes of the sterm stores food and water and becomes tuberous | (IV) *Dioscorea bulbifera* |
| | (V) *Cocoloba* |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) పుష్పవిన్యాసం మీద పుష్ప పుచ్ఛాల గ్రీవాలలో ఆహారాన్ని నిల్వ చేసే సంగ్రహిత శాఖలు అభివృద్ధి చెందుతాయి | (I) ఆక్సాలిస్ |
| (B) దుంప వేరు పై భాగంలో నేల మీద అనేక లఘులశునాలు గుంపుగా ఏర్పడతాయి | (II) బల్బోఫిల్లమ్ |
| (C) లఘు లశునాలు పత్ర గ్రీవాలలో అభివృద్ధి చెందుతాయి | (III) అగేవ్ అమెరికానా |
| (D) కాండపు ఒకటి లేదా అనేక కణుపు మధ్యమాలు ఆహార పదార్థాలను, నీటిని నిల్వచేసి దుంపలాగా తయారవుతాయి | (IV) డయాస్కోరియా బల్బిఫెర |
| | (V) కొకోలోబ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (I) | (II) | (V) | (III) |
| (2) | (III) | (IV) | (I) | (II) |
| (3) | (V) | (I) | (II) | (IV) |
| (4) | (III) | (I) | (IV) | (II) |

**Rough Work**

www.sakshieducation.com

D

24. Identify the correct pair of plants with odd number of leaflets in a compound leaf

(1) *Aegle marmelos, Hardwickia* (2) *Hardwickia, Gynandropsis*
(3) *Marsilea, Gynandropsis* (4) *Citrus, Aegle marmelos*

సంయుక్త పత్రంలో బేసి సంఖ్యగల పత్రకాలను కలిగివున్న మొక్కల సరియైన జతను గుర్తించండి

(1) ఈగిల్ మార్‌మెలాస్, హార్డ్‌వికియా (2) హార్డ్‌వికియా, గైనాన్‌డ్రాప్సిస్
(3) మార్సీలియా, గైనాన్‌డ్రాప్సిస్ (4) సిట్రస్, ఈగిల్ మార్‌మెలాస్

---

25. Identify the correct combination of characters found in *Solanum*

(1) Scorpioid cyme, longitudinal dehiscence of anther, adnation of peduncle with internode
(2) Solitary axillary flower, berry fruit, bicollateral vascular bundles in stem
(3) Scorpioid cyme, porous dehiscence of anther, calyx remain attached to the fruit
(4) Solitary terminal flower, porous dehiscence of anther, adnation of petiole with the stem

సొలానమ్‌నందు కన్పించు సరియైన లక్షణాల మేళవింపును గుర్తించండి

(1) వృశ్చికాకార సైమ్, పరాగకోశ నిలువుస్ఫోటనం, పుష్పవిన్యాస వృంతం కణుపు మధ్యమంతో ఆశ్లేషితం కావడం
(2) ఏకాంత గ్రీవస్థ పుష్పం, మృదుఫలం, కాండంలో ద్విసహపార్శ్వ నాళికా పుంజాలు
(3) వృశ్చికాకారసైమ్, పరాగకోశ రంధ్ర స్ఫోటనం, రక్షక పత్రావళి ఫలంతో శాశ్వతంగా అంటిపెట్టుకొని ఉండటం
(4) ఏకాంత శిఖరస్థ పుష్పం, పరాగకోశ రంధ్ర స్ఫోటనం, పత్రవృంతం కాండంతో ఆశ్లేషితం కావడం

---

26. Which of the following statement is ***not*** related to *Dolichos* ?

(1) Monocarpellary gynoecium, unilocular ovary, Non-endospermic seeds, marginal placentation
(2) The fruit wall dehisces dorsiventrally into two halves liberating the seeds
(3) Out of ten stamens in a flower, the filaments of nine stamens are fused to form one bundle and the tenth one remains free as a second bundle
(4) Stem is weak and climbs over the support with the help of tendrils

డాలికస్‌కు సంబంధించి ఈ క్రిందివానిలో సరికాని వ్యాఖ్య ఏది?

(1) ఏక ఫలదళ అండకోశం, ఏక బిల అండాశయం, అంకురచ్ఛద రహిత విత్తనాలు, ఉపాంత అండన్యాసం
(2) ఫలకవచం పృష్ఠోదరతలాల్లో పగిలి రెండు భాగాలుగా విడిపోయి విత్తనాలను విడుదల చేస్తుంది
(3) పుష్పంలోని పది కేసరాలలో తొమ్మిది కేసరాల కేసర దండాలు సంయుక్తమై ఒక పుంజాన్ని ఏర్పరచగా మిగిలిన పదవ కేసరం విడిగా రెండో పుంజంగా ఉంటుంది
(4) కాండం బలహీనంగా ఉండి, నులి తీగల సహాయంతో ఆధారం పైకి ఎగబాకుతుంది

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

27. Identify the correct sequence of plants in the order of characters given below :

(a) Ovules borne along the ventral suture of unilocular ovary

(b) Ovules develop all around the inner surface of the septa in a multilocular ovary

(c) Ovules borne on the inner walls of ovary or on the intrusions of the wall that form incomplete partitions or false septa within the ovary

(1) *Abrus, Dianthus, Cucurbita*

(2) *Helianthus, Brassica, Cucurbita*

(3) *Abrus, Nymphaea, Brassica*

(4) *Thespesia, Nymphaea, Brassica*

ఈ క్రింది ఇచ్చిన లక్షణాలను అదే వరస క్రమాల్లో చూపించే మొక్కలతో గుర్తించండి :

(a) ఏక బిలయుత అండాశయ ఉదరపు అంచులలో అండాలు అమరి ఉంటాయి

(b) బహుబిలయుత అండాశయంలో అండాలు పటాల లోపలి తలాలపైన అంతటా అమరి ఉంటాయి

(c) అండాలు అండాశయం లోపలి గోడలపై గానీ లేదా అండాశయ కుడ్యంలోని ముడుతలు ఏర్పరచే అసంపూర్ణ అడ్డుగోడలపై లేదా అండాశయం లోపల ఏర్పడే అనృత కుడ్యంపై ఏర్పడతాయి

(1) అబ్రస్, డయాంథస్, కుకుర్బిటా

(2) హీలియాంథస్, బ్రాసికా, కుకుర్బిటా

(3) అబ్రస్, నింఫియా, బ్రాసికా

(4) థెస్పీసియా, నింఫియా, బ్రాసికా

---

28. Identify the correct statement

(1) In a bisexual flower of *Scrophularia*, the androecium matures earlier than the gynoecium

(2) Tetrasporic type of embryo sac is found in *Peperomia*

(3) The cross pollination in *Kigelia pinnata* takes place with the help of snails

(4) Stamens are attached to petals in *Grevillea*

సరియైన వ్యాఖ్యను గుర్తించండి

(1) స్క్రొఫ్యులేరియా ద్విలింగక పుష్పంలో అండకోశం కన్నా కేసరావళి ముందుగా పక్వానికి వస్తుంది

(2) చతుఃసిద్ధ బీజ వర్ధక పిండకోశం రకం పెపరోమియలో కనిపిస్తుంది

(3) కైజీలియా పిన్నేటాలో నత్తల సహాయంతో పరపరాగ సంపర్కం జరుగుతుంది

(4) గ్రెవిల్లియాలో కేసరాలు, ఆకర్షణ పత్రాలతో సంయుక్తమవుతాయి

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

29. A student observed four plants (A, B, C, D). The number of stamens in a flower of 'A' is equal to those of a flower of 'B'. Out of the ten stamens arranged in two bundles in a flower of 'C', the stamen number in the bundle which possesses most of the stamens is three times to that of inner whorl of a flower of 'A'. In 'D', the number of stamens is equal to those present in the inner whorl of plant 'B'. Identify A, B, C and D plants respectively.

(1) *Allium, Brassica, Tephrosia, Ocimum*
(2) *Brassica, Tephrosia, Allium, Ocimum*
(3) *Tephrosia, Allium, Ocimum, Brassica*
(4) *Tephrosia, Ocimum, Brassica, Allium*

ఒక విద్యార్థి నాలుగు మొక్కలను (A, B, C, D) గమనించాడు. 'A'కు చెందిన పుష్పంలోని కేసరాల సంఖ్య 'B' మొక్క పుష్పంలోని కేసరాల సంఖ్యతో సమానంగా ఉంది. 'C'కు చెందిన పుష్పంలో పది కేసరాలు ఉండి, రెండు పుంజాలుగా ఏర్పడగా, వాటిలో ఎక్కువగా కేసరాలుండే పుంజంలోని కేసరాల సంఖ్య 'A'కు చెందిన పుష్పం లోపలి వలయంలోని కేసరాల సంఖ్యకు మూడు రెట్లు ఎక్కువగా ఉంది. 'D' మొక్క పుష్పంలో కేసరాల సంఖ్య 'B'లోని పుష్పం లోపలి వలయం కేసరాల సంఖ్యతో సమానంగా ఉంటుంది. A, B, C మరియు D మొక్కలను వరసగా గుర్తించండి.

(1) అలియమ్, బ్రాసికా, టెఫ్రోషియా, ఆసిమమ్
(2) బ్రాసికా, టెఫ్రోషియా, అలియమ్, ఆసిమమ్
(3) టెఫ్రోషియా, అలియమ్, ఆసిమమ్, బ్రాసికా
(4) టెఫ్రోషియా, ఆసిమమ్, బ్రాసికా, అలియమ్

---

30. Which of the following character is ***not*** associated in a plant having a single cotyledon in a seed, tendrillar stipules and adventitious root system ?

(1) Unisexual flowers in umbel inflorescence
(2) Bisexual flowers with homochlamydeous perianth
(3) Trimerous flowers with odd tepal of outer whorl is anterior in position
(4) Reticulate venation in leaves.

విత్తనంలో ఒక బీజదళం, నులి తీగలుగా మార్పుచెందిన పత్రపుచ్ఛాలు మరియు అబ్బురపు వేరు వ్యవస్థను కలిగిన మొక్కకు సంబంధించబడని లక్షణం ఈ క్రింది వాటిలో ఏది?

(1) గుచ్ఛం పుష్ప విన్యాసంలో ఏకలింగక పుష్పాలు
(2) సమపరిపత్రయుత ద్విలింగక పుష్పాలు
(3) త్రిభాగయుత పుష్పాలలో వెలుపలి వలయంలోని బేసి పరిపత్రం పుష్పానికి పూర్వాంతంలో ఉండటం
(4) పత్రాలలో జాలాకార ఈనెల విన్యాసం

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

31. Identify the wrong answer

(1) Calyciflorae — Cup shaped thalamus — 5 cohorts
(2) Monochlamydae — Perianth — 8 cohorts
(3) Heteromerae — More than two carpels — 3 cohorts
(4) Bicarpellatae — Epipetalous stamens — 4 cohorts

సరికాని జవాబును గుర్తించండి

(1) కెలిసిఫ్లోరె — గిన్నెవంటి ఆకార పుష్పాసనం — 5 కోహార్ట్‌లు
(2) మోనోక్లామిడె — పరిపత్రం — 8 కోహార్ట్‌లు
(3) హెటిరోమీరె — రెండు కంటే ఎక్కువ ఫలదళాలు — 3 కోహార్ట్‌లు
(4) బైకార్పెల్లేటె — మకుటదళోపరిస్థిత కేసరాలు — 4 కోహార్ట్‌లు

---

32. What are the chromosome numbers in the following respectively ?

(I) Synergid cell in *Gossypium*
(II) Leaf cell in *Allium*
(III) Primary endosperm nucleus in *Saccharum*

ఈ క్రింద పేర్కొన్న వాటిలోని క్రోమోసోమ్‌ల సంఖ్యలను వరుసక్రమంలో తెలపండి ?

(I) గాసిపియమ్‌లో సహాయ కణం
(II) అలియమ్‌లో పత్రకణం
(III) శఖారమ్‌లో ప్రాథమిక అంకురచ్ఛద కేంద్రకం

(1) 48, 96, 24 (2) 48, 16, 36 (3) 26, 16, 120 (4) 52, 26, 32

---

33. Identify the correct pair of statements from the following

(I) Movement of cytoplasm around vacuoles in clockwise and anticlockwise manner occurs in *Hydrilla*
(II) Heteropycnosis refers to the property of differential stainability of chromatin
(III) Dissolution of synaptonemal complex occurs in diplotene of Meiosis—I
(IV) Either clockwise or anticlockwise movement of cytoplasm around the vacuole occurs in *Rheo discolor*

ఈ క్రిందివాటి నుంచి సరియైన జత వ్యాఖ్యలను గుర్తించండి

(I) హైడ్రిల్లాలో కణద్రవ్యం రిక్తికల మధ్య సవ్య మరియు అపసవ్య దిశల్లో తిరుగుతూ ఉంటుంది
(II) క్రొమాటిన్‌ను భిన్న రీతులలో జరిపే అభిరంజన చర్య ధర్మాన్ని హెటిరోపిక్నోసిస్ అంటారు
(III) మియాసిస్-Iలోని డిప్లోటీన్‌లో సినాప్టోనీమల్ సంక్లిష్ట నిర్మాణం కరిగిపోవడం జరుగుతుంది
(IV) రియో డిస్కలర్ కణద్రవ్యం రిక్తిక చుట్టూ సవ్య లేదా అపసవ్య దిశల్లో తిరుగుతూ ఉంటుంది

The correct answer is

ఇది సరియైన జవాబు

(1) (I), (IV) (2) (I), (III) (3) (II), (IV) (4) (II), (III)

---

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

D

34. A DNA double helix is 340 nm long. The number of nucleotides in this DNA is
ఒక DNA డబుల్ హెలిక్స్ 340 nm పొడవుతో ఉంది. ఈ DNAలోని న్యూక్లియోటైడ్‌ల సంఖ్య

(1) 20 (2) 2000
(3) 200 (4) 1000

35. **Assertion (A)** : Presence of xylem vessels is a primitive character.
**Reason (R)** : Xylem vessels are present in some Pteridophytes like *Selaginella*.
The correct one is
(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(2) (A) is false but (R) is true
(3) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(4) (A) is true but (R) is false

నిశ్చితం (A) : దారువాళాలు ఉండటం ఆదిమ లక్షణం.
కారణం (R) : సెలాజినెల్లా వంటి కొన్ని టెరిడొఫైట్‌లలో దారువాళాలు ఉంటాయి.
ఇది సరియైనది
(1) (A) మరియు (R) రెండూ సరియైనవి. (A)కు (R) సరియైన వివరణ
(2) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది
(3) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A)కు (R) సరియైన వివరణ కాదు
(4) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు

36. Which of the following is correct ?
(1) Stomata are more in the leaf abaxial surface of dicotyledons
(2) Xylem is present towards the abaxial side in isobilateral leaf
(3) Motor cells are found in dorsiventral leaves
(4) Lysigenous cavities contain water in *Citrus*.

ఈ క్రిందివానిలో ఏది సరియైనది?
(1) ద్విదళబీజ పత్ర ఉపాక్షతలంలో పత్రరంధ్రాల సంఖ్య ఎక్కువ
(2) సమ ద్విపార్శ్వ పత్రంలో దారువు ఉపాక్షతలం వైపు ఉంటుంది
(3) మోటార్ కణాలు పృష్ఠోదర పత్రాలలో కన్పిస్తాయి
(4) సిట్రస్‌లోని లయజాత కుహరాలు నీటిని కలిగి ఉంటాయి

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

37. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) *Eupatorium* | (I) Soft fibres |
| (B) *Helianthus* | (II) Lacunar collenchyma |
| (C) *Leucas* | (III) Hair like stone cells |
| (D) *Cannabis* | (IV) Angular collenchyma |
| | (V) Lamellar collenchyma |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) యుపెటోరియమ్ | (I) మృదునారలు |
| (B) హీలియాంథస్ | (II) అవకాశయుత స్థూలకోణ కణజాలం |
| (C) ల్యూకాస్ | (III) రోమాకార దృఢకణాలు |
| (D) కన్నాబిస్ | (IV) కోణీయ స్థూలకోణ కణజాలం |
| | (V) పటలికామయ స్థూలకోణ కణజాలం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (IV) | (III) |
| (2) | (IV) | (V) | (I) | (III) |
| (3) | (I) | (II) | (III) | (IV) |
| (4) | (V) | (IV) | (II) | (I) |

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

**D**

38. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) *Casuarina* | (I) Spiny stipules |
| (B) *Calotropis* | (II) Stem succulent |
| (C) *Agave* | (III) Sorosis |
| (D) *Ziziphus* | (IV) Adhesion of stamens |
| | (V) Spiny leaf apex |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) కాజురైనా | (I) కంటకంగా మారిన పత్ర పుచ్ఛాలు |
| (B) కెలోట్రాపిస్ | (II) రసభరిత కాండం గల మొక్క |
| (C) అగేవ్ | (III) సోరోసిస్ |
| (D) జిజిఫస్ | (IV) అసంజన కేసరాలు |
| | (V) కంటకంగా మారిన పత్రశీర్షం |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (V) | (I) |
| (2) | (II) | (V) | (I) | (III) |
| (3) | (III) | (II) | (IV) | (I) |
| (4) | (V) | (III) | (II) | (IV) |

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

**D**

39. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) *Bryophyllum* | (I) Cuticle is absent |
| (B) *Nelumbo* | (II) High rate of transpiration |
| (C) *Pistia* | (III) Water is stored in the form of mucilage |
| (D) *Potamogeton* | (IV) Rhizome stem |
| | (V) Balancing roots have root pockets in place of root caps |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) బ్రయోఫిల్లమ్ | (I) అవభాసిని ఉండదు |
| (B) నిలంబో | (II) బాష్పోత్సేక వేగం అధికంగా ఉంటుంది |
| (C) పిస్టియా | (III) నీరు మ్యూసిలేజ్ రూపంలో నిలవ చేయబడుతుంది |
| (D) పొటమోజిటాన్ | (IV) కొమ్ము కాండం |
| | (V) సంతులనం జరిపే వేళ్ళల్లో వేరు తొడుగులకు బదులు వేరు ఒరలు ఉంటాయి |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (I) | (V) | (II) | (III) |
| (2) | (III) | (IV) | (V) | (I) |
| (3) | (II) | (IV) | (I) | (V) |
| (4) | (V) | (III) | (II) | (IV) |

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

40. Study the following lists

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి

| List-I | List-II |
|---|---|
| (A) Morgan | (I) Induced mutations |
| (B) Lysenko | (II) Photoperiodism |
| (C) Muller | (III) Term 'Genetics' |
| (D) Garner and Allard | (IV) Vernalization |
| | (V) Linkage |

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| (A) మోర్గన్ | (I) ప్రేరిత ఉత్పరివర్తనలు |
| (B) లైసెంకో | (II) కాంతి కాలావధి |
| (C) ముల్లర్ | (III) 'జెనిటిక్స్' అనే పదం |
| (D) గార్నర్ మరియు అల్లార్డ్ | (IV) వెర్నలైజేషన్ |
| | (V) సహలగ్నత |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (II) | (IV) | (I) |
| (2) | (II) | (I) | (III) | (IV) |
| (3) | (V) | (IV) | (I) | (II) |
| (4) | (IV) | (III) | (II) | (V) |

Rough Work



SAKSHI

www.sakshieducation.com

D

## ZOOLOGY

41. Identify the set of collecting and distributing blood vessels in Pheretima
(1) Ring vessels and Anterior loops
(2) Latero oesophageal blood vessel and subneural blood vessel
(3) Dorsal Blood vessel and ventral blood vessel
(4) Dorsal blood vessel and commissural blood vessels

ఫెరిటిమాలో రక్త పంపిణీ నాళంగానూ, రక్త సేకరణ నాళంగాను పనిచేయు ఈ క్రింది రక్తనాళాల జతను గుర్తించుము
(1) వలయ నాళాలు మరియు పూర్వ శిక్యాలు
(2) పార్శ్వాహార వాహికా రక్తనాళం మరియు అధోనాడీ రక్తనాళం
(3) పృష్ఠ రక్తనాళం మరియు ఉదర రక్తనాళం
(4) పృష్ఠరక్తనాళం మరియు సంధాయక నాళాలు

---

42. The following are the parts of alimentary canal of Cockroach and arrange them in correct sequence (Anterior end to posterior end)
(A) Stomodaeal Valve (B) Crop
(C) Ileum (D) Proventriculus
(E) Mesenteron (F) Colon

ఈ దిగువ ఇవ్వబడిన బొద్దింక యొక్క ఆహార నాళపు భాగాలను సరియైన వరుసక్రమములో (పూర్వాంతం నుండి పరాంతం వరకు) సూచించుము
(A) ఆధ్యకముఖ కవాటం (B) అన్నాశయం
(C) శేషాంత్రికం (D) అంతర జఠరం
(E) మధ్యాంత్రం (F) పెద్ద పేగు

(1) $B \rightarrow D \rightarrow A \rightarrow C \rightarrow E \rightarrow F$
(2) $D \rightarrow B \rightarrow E \rightarrow A \rightarrow C \rightarrow F$
(3) $B \rightarrow D \rightarrow A \rightarrow E \rightarrow C \rightarrow F$
(4) $D \rightarrow B \rightarrow A \rightarrow C \rightarrow F \rightarrow E$

---

43. The cells that have $CD_8$ Markers on the Cell Membrane are
(1) T Helper cells (2) B-Lymphocytes
(3) T cytotoxic cells (4) Natural Killer cells

కణత్వచముపై $CD_8$ మార్కర్లున్న కణాలను ఏమంటారు
(1) T హెల్పర్ కణాలు (2) B-లింఫోసైట్లు
(3) T సైటోటాక్సిక్ కణాలు (4) సహజ హంతక కణాలు

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

44. This structural gene synthesizes the mRNA that translates the permease protein

(1) Z-gene (2) Y-gene

(3) A-gene (4) $P^{53}$-gene

క్రిందివాటిలో ఏ జన్యువు పెర్మియేజ్ ప్రోటీనుకు కావల్సిన mRNAను అనులేఖనం ద్వారా సంశ్లేషించును

(1) Z-జన్యువు (2) Y-జన్యువు

(3) A-జన్యువు (4) $P^{53}$-జన్యువు

---

45. The selection in a Population subject to rapidly changing environments with highly fluctuating food sources is called

(1) Disruptive selection (2) Stabilizing selection

(3) r-selection (4) K-selection

వేగంగా మారుతున్న పరిసరాలతోపాటు అధిక డోలాయమాన స్థితిలోని ఆహార వనరులకు అనుగుణంగా ఒక జనాభాతో జరిగే వరణంను ఏమంటారు

(1) విచ్ఛిత్తి వరణం (2) స్థిరీకరణ వరణం

(3) r-వరణం (4) K-వరణం

---

46. Identify the correct statement with reference to 'arbor vitae' in the brain of Rabbit

(1) Deep grooves and wrinkles of cerebral hemispheres

(2) Rounded elevation present behind infundibulum

(3) Branching of white matter in cerebellum

(4) Thick nerve tracts that link the cerebral hemisphere and medulla oblongata

కుందేలు మెదడు యొక్క ఆర్బోర్ వైటీకి సంబంధించిన నిజమైన వ్యాఖ్య ఏది

(1) మస్తిష్కార్ధగోళాల లోతైనగాడులు మరియు ముడుతలు

(2) కాలాంచికకు వెనుక ఉండే గుండ్రటి ఉబ్బెత్తు నిర్మాణము

(3) అనుమస్తిష్కపు తెలుపు పదార్థము శాఖీయంగా ఉండుట

(4) మస్తిష్కార్ధగోళాలను మజ్జాముఖంతో కలిపే మందమైన నాడీ త్రోవలు

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

47. The hormone that increases the rate of $Ca^{++}$ absorption from the gastrointestinal tract into the blood is

(1) Calcitonin (2) Calcitriol

(3) Cholecystokinin (4) Aldosterone

జఠరాంత్ర మార్గం నుంచి $Ca^{++}$ను రక్తములోనికి శోషణం చెందడాన్ని అధికం చేయు హార్మోన్ ఏది

(1) కాల్సిటోనిన్ (2) కాల్సిట్రియోల్

(3) కోలిసిస్టోకైనిన్ (4) ఆల్డోస్టిరాన్

48. Identify the Facultative parasite from the below given

(1) Trichomonas hominis (2) Enterobius vermicularis

(3) Taenia solium (4) Mycobacterium tuberculosis

క్రిందివానిలో వైకల్పిక పరాన్న జీవిని గుర్తించుము

(1) ట్రైకోమోనాస్ హోమినస్ (2) ఎంటరోబియస్ వర్మిక్యులారిస్

(3) టీనియా సోలియమ్ (4) మైకోబాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్

49. In Pheretima removal of these ganglia results in the loss of Motor Control

(1) Supra—Oesophageal ganglia (2) Sub—Pharyngeal ganglia

(3) Supra—Pharyngeal ganglia (4) Sub—Oesophageal ganglia

ఫెరిటిమా నుండి ఈ నాడీ సంధులను తొలగిస్తే చాలక నియంత్రణ కోల్పోవడం జరుగుతుంది

(1) అధ్యాహార వాహికా నాడీ సంధులు (2) అధోగ్రసనీ నాడీ సంధులు

(3) అధిగ్రసనీ నాడీ సంధులు (4) అధో ఆహార వాహికా నాడీ సంధులు

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

**D**

**50.** Study the following and choose the correct one

| | List-I (Animal) | List-II (Character) | List-III (Class) |
|---|---|---|---|
| I. | Sea Urchin | Aristotle's Lantern | Echinoidea |
| II. | Sea Cucumber | Respiratory trees | Holothuroidea |
| III. | Sea biscuit | Anus is absent | Asteroidea |
| IV. | Sea Stars | Pedicillaria with two jaws | Ophiuroidea |

క్రిందివానిని అధ్యయనం చేసి సరియైన దానిని ఎంచుకొనుము

| | పట్టిక-I (జీవి) | పట్టిక-II (లక్షణం) | పట్టిక-III (విభాగం) |
|---|---|---|---|
| I. | సీ అర్చిన్ | అరిస్టాటిల్ లాంతరు | ఎకినాయిడియా |
| II. | సముద్ర దోసకాయ | శ్వాస వృక్షాలు | హోలోథురాయిడియా |
| III. | సీ బిస్కట్ | పాయువు లోపించుట | ఏస్టరాయిడియా |
| IV. | సీ స్టార్‌లు | పెడిసిల్లేరియాలకు రెండు దవడలుంటాయి | ఓఫియురాయిడియా |

(1) (II) & (IV) (2) (I) & (II) (3) (I) & (III) (4) (II) & (III)

**51.** Match the following with reference to Poultry breeds

| List-I | List-II |
|---|---|
| (A) American class | (I) Ancona |
| (B) Asiatic class | (II) Plymouth Rock |
| (C) English class | (III) Brahma |
| (D) Mediterranean class | (IV) Australorp |
| | (V) Vencobb |

ఈ క్రింది కోళ్ళ బ్రీడులను జతపరుచుము

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) అమెరికన్ తరగతి | (I) అన్‌కోనా |
| (B) ఆసియాటిక్ తరగతి | (II) ప్లిమత్ రాక్ |
| (C) ఇంగ్లీష్ తరగతి | (III) బ్రామా |
| (D) మధ్యధరాప్రాంత తరగతి | (IV) ఆస్ట్రలార్ప్ |
| | (V) వెంకాబ్ |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (III) | (IV) | (I) |
| (2) | (V) | (IV) | (II) | (I) |
| (3) | (III) | (II) | (I) | (IV) |
| (4) | (II) | (IV) | (III) | (V) |

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

**D**

52. Which one of the following statements is true about 'Diapedesis' ?
(1) It is a wide gap on the jaw bone between incisors and premolars
(2) A shaft of long bone present between two expanded ends
(3) Penetration of leucocytes from blood capillaries into connective tissue
(4) Fall in the level of Albumin of the blood plasma resulting accumulation of fluid in tissue
క్రిందివానిలో 'డయాపెడిసిస్'కు సంబంధించిన సరియైన వ్యాఖ్య ఏది?
(1) దవడ ఎముక కుంతకాలకు అగ్ర చర్వణకాలకు మధ్యగల ఖాళీ ప్రదేశము
(2) పొడవాటి ఎముకలో రెండు విస్తరించిన అంత్యాల మధ్య కాడ ప్రాంతము
(3) ల్యూకోసైట్‌లు రక్తకేశనాళికల నుండి సంయోజక కణజాలానికి చొచ్చుకు పోవుట
(4) రక్తపు ప్లాస్మాలో అల్బుమిన్ స్థాయి తగ్గడం వలన కణజాలాల్లో ద్రవం చేరుట

---

53. The connective tissue that helps in the maintenance of body temperature in New Born is
(1) Areolar tissue
(2) Dense regular tissue
(3) White Adipose tissue
(4) Brown Adipose tissue
అప్పుడే పుట్టిన పిల్లల్లో దేహ ఉష్ణోగ్రతను కాపాడుకోడానికి సహాయపడే సంయోజక కణజాలము
(1) ఏరియోలార్ కణజాలము
(2) సాంద్రీయ క్రమయుత కణజాలము
(3) తెలుపు ఎడిపోజ్ కణజాలము
(4) గోధుమ వర్ణ ఎడిపోజ్ కణజాలము

---

54. Anematic flagellum is found in
(1) Urceolus (2) Peranema (3) Cryptomonas (4) Polytoma
ఏనిమాటిక్ కశాభాన్ని కలిగియున్న జీవి
(1) అర్సియోలస్ (2) పెరానీమా (3) క్రిప్టోమోనస్ (4) పాలిటోమ

---

55. The hexacanth of Taenia reaches the heart of the pig through this vein
(1) Precaval vein (2) Post-caval vein (3) Hepatic vein (4) Renal vein
టీనియా యొక్క షట్కంటకి పందిలో గుండెను ఈ సిర ద్వారా చేరును
(1) పూర్వ మహాసిర (2) పశ్చిమ మహాసిర (3) కాలేయ సిర (4) వృక్క సిర

---

56. Hemimetabolus insect which is nocturnal and sanguivorous is
(1) Anopheles (2) Apis (3) Musca (4) Cimex
రాత్రించరి మరియు రక్తాహారం సేకరించే హెమిమెటాబోలస్ కీటకం
(1) అనాఫిలిస్ (2) ఎపిస్ (3) మస్కా (4) సైమెక్స్

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

57. What type of practice is applied for culture of 'cat fish' ?

(1) Monoculture
(2) Semi-intensive method
(3) Polyculture
(4) Integrated culture

'కేట్ ఫిష్' పెంపకమునకు ఎన్నుకొనే పద్ధతి ?

(1) ఏక జాతి సంవర్ధనం
(2) పాక్షిక సాంద్ర పద్ధతి
(3) బహుజాతి సంవర్ధనం
(4) సంగ్రమ సంవర్ధనం

---

58. Identify two correct statements from the following

(A) Rennin is industrially produced by Mucor pusilus
(B) Streptokinase is industrially produced by Pseudomonas putida
(C) Alkaline serene protease is produced by Bacillus licheniformis
(D) DNA polymerase is produced by Trichoderma reesi

క్రిందివానిలో రెండు సరియైన వ్యాఖ్యలను గుర్తింపుము

(A) రెనిన్లు పారిశ్రామికంగా మ్యూకార్ ఫ్యుసిలస్ ద్వారా తయారుచేస్తారు
(B) స్ట్రెప్టోకైనేజ్‌ను పారిశ్రామికంగా సూడోమోనాస్ పుటిడా నుండి తయారుచేస్తారు
(C) ఆల్కలైన్ సెరిన్ ప్రోటియేజ్‌ను బాసిల్లస్ లైకెనిఫార్మిస్ నుంచి తయారుచేస్తారు
(D) DNA పాలిమరేజ్‌ను ట్రైకోడెర్మ రీసి నుంచి ఉత్పత్తి చేస్తారు

(1) (A) & (B)
(2) (C) & (D)
(3) (B) & (C)
(4) (A) & (C)

---

59. Pick the wrong statement from the following with reference to evolution

(1) The existence of deleterious genes within the population is called genetic load
(2) Any deviation due to chance variations is called Sewall Wright effect
(3) Recombination of genetic material occurs during mitotis
(4) Mutations occur at random

జీవపరిణామమునకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో సరికాని వ్యాఖ్యను గుర్తించుము

(1) జనాభాలో హానికరమైన జన్యువులు ఉండటాన్ని జన్యు భారం అంటారు
(2) అప్రయత్న సంభవ వైవిధ్యాలవల్ల వచ్చే మార్పులను సేవాల్ రైట్ ప్రభావం అంటారు
(3) సమ విభజన సమయంలో జన్యు పదార్థం పునఃసంయోజనం చెందుతుంది
(4) ఉత్పరివర్తనాలు ఒక లక్ష్యం లేకుండా స్వేచ్ఛగా జరుగుతాయి

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com



60. Which one of the parasites is responsible for causing gigantism in its intermediate host ?

(1) Fasciola hepatica (2) Plasmodium Vivax

(3) Sacculina (4) Ascaris lumbricoides

క్రిందివానిలో ఏ పరాన్న జీవి తన మాధ్యమిక అతిథేయిలో అతికాయతకు కారణమగును ?

(1) ఫాసియోలా హెపాటికా (2) ప్లాస్మోడియం వైవాక్స్

(3) సాక్యులినా (4) అస్కారిస్ లుంబ్రికాయిడిస్

---

61. Which of the following applies to "Bohr effect" ?

(1) Partial pressure of $O_2$ in systemic arteries

(2) Effect of $CO_2$ and $H^+$ on the oxygen affinity of Haemoglobin

(3) Exchange of chloride and bicarbonate ions between RBC and plasma

(4) Partial pressure of $O_2$ in Pulmonary veins

క్రిందివానిలో ఏది "బోర్ ఎఫెక్ట్"కు అనువర్తించును?

(1) దైహిక ధమనులలోని $O_2$ పాక్షిక పీడనం

(2) ఆక్సిజన్-హీమోగ్లోబిన్‌ల అనుబంధంపై $CO_2$, $H^+$ ల ప్రభావము

(3) ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా మధ్య క్లోరైడ్ మరియు బైకార్బొనేట్ల వినిమయం

(4) పుపుస సిరలలో $O_2$ పాక్షిక పీడనం

---

62. Tendon like cords extending between atrioventricular valves and papillary muscles in the heart of Rabbit are

(1) Columnae corneae (2) Bundle of His

(3) Chordae tendinae (4) Purkinje fibres

కుందేలు గుండెలో కర్ణికా-జఠరికా కవాటాల నుంచి పాపిల్లరీ కండరాలకు వ్యాపించిన టెండాన్ వంటి తంతువులు ఏవి

(1) కాలమ్నె కార్నె (2) బండిల్ ఆఫ్ హిజ్

(3) స్నాయురజ్జువులు (4) పుర్కింజే తంతువులు

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

63. Match the following

ఈ క్రిందివానిని జత కూర్చుము

| List-I | List-II |
|---|---|
| (A) Mastoid process | (I) Prenaxilla |
| (B) Acromion process | (II) Axis |
| (C) Olecranon process | (III) Scapula |
| (D) Odontoid process | (IV) Ulna |
| | (V) Periotic bone |

| పట్టిక-I | పట్టిక-II |
|---|---|
| (A) మాస్టాయిడ్ కీలితం | (I) జంబికాపూర్వం |
| (B) అక్రోమియన్ కీలితం | (II) అక్షం |
| (C) ఒలెక్రానన్ కీలితం | (III) అంసఫలకం |
| (D) ఒడాంటాయిడ్ కీలితం | (IV) అరత్ని |
| | (V) పరికర్ణాస్థి |

The correct match is

ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (IV) | (I) |
| (2) | (IV) | (V) | (III) | (II) |
| (3) | (V) | (III) | (IV) | (II) |
| (4) | (IV) | (II) | (I) | (V) |

---

64. In the brain of Rabbit, Aqueduct of sylvius is located in

(1) Mid brain
(2) Diencephalon
(3) Hypothalamus
(4) Cerebellum

కుందేలు మెదడులో సిల్వియస్ నాళం ఇచ్చట ఉండును

(1) మధ్య మెదడు
(2) ద్వారగోర్థం
(3) హైపోథాలమస్
(4) అనుమస్తిష్కము

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

D

65. One of the following shows arrhenotoky in its development
(1) Bonellia viridis
(2) Fumea
(3) Apis mellifera
(4) Drosophila melanogaster

క్రింది వాటిలో దేని అభివృద్ధిలో అర్హినోటోకి అగుపించును
(1) బొనేలియా విరిడిస్
(2) ఫ్యూమియా
(3) ఎపిస్ మెల్లిఫెరా
(4) డ్రోసోఫిలా మెలనోగాస్టర్

---

66. Identify the set of hormones that are not antagonistic in function
(1) Insulin — Glucagon
(2) Melanocyte Stimulating Hormone (MSH) — Melatonin
(3) Adrenalin — Noradrenalin
(4) Calcitonin — Parathormone

క్రిందివానిలో ఏ రెండు హార్మోనుల జత పరస్పర వ్యతిరేక స్వభావంతో (Antagonistic) పనిచేయవు
(1) ఇన్సులిన్ - గ్లూకగాన్
(2) మెలనోసైట్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ - మెలటోనిన్ (MSH)
(3) ఎడ్రినలిన్ - నార్ఎడ్రినలిన్
(4) కాల్సిటోనిన్ - పారాథార్మోన్

---

67. Thermoreceptor sensillae of Cockroach are located on
(1) Antenna, Maxillary and labial palps
(2) Tarsus of leg
(3) Labrum, Maxillae and labium
(4) Anal cerci and anal styles

బొద్దింకలో ఉష్ణగ్రాహక సెన్సిల్లాలు వేటి మీద ఉంటాయి
(1) స్పర్శ శృంగాలు, జంభికా మరియు ఉదర పర్శ్వ శృంగాలు
(2) కాలుటార్సస్ మీద
(3) ఓష్ఠం, జంభికలు మరియు అధరము
(4) పాయుపాంగాలు మరియు పాయు శూకాలు

---

68. The 'P' wave in an ECG indicates
(1) Repolarization of the ventricles
(2) Atrial Depolarization
(3) Absolute Refractory period
(4) Rapid ventricular Depolarization

ECGలో P-తరంగం దీనిని సూచించును
(1) జఠరికల పునఃధ్రువణం
(2) కర్ణిక విధ్రువణం
(3) పరమ ప్రతిరోధక కాలము
(4) వేగవంతమైన జఠరిక విధ్రువణం

---

**Rough Work**



www.sakshieducation.com

www.sakshieducation.com

D

69. Match the following

(A) Bergmann's rule — (I) Pigmentation of skin
(B) Gloger's rule — (II) Metabolic rate
(C) Allen's Rule — (III) Number of vertebrae of codfish
(D) Jordan's Rule — (IV) Body size (Mammals)
(V) Size of extremities of Body parts

క్రింది వానిని జత పరుచుము

(A) బెర్గ్‌మన్ సూత్రం — (I) చర్మపు వర్ణత
(B) గ్లోజర్ సూత్రం — (II) జీవక్రియల వేగం
(C) అల్లెన్ సూత్రం — (III) కాడ్ చేప వెన్నుపూసల సంఖ్య
(D) జోర్డాన్ సూత్రం — (IV) దేహ పరిమాణం (క్షీరదాల)
(V) శరీర అంత్య భాగాల పరిమాణం

The correct match is
ఇది సరియైన జోడింపు

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (I) | (V) | (III) |
| (2) | (III) | (V) | (I) | (IV) |
| (3) | (IV) | (I) | (V) | (II) |
| (4) | (IV) | (I) | (III) | (V) |

70. The secretions of these accessory glands in urethra of male Rabbit neutralizes the urinary residue and vaginal acidity

(1) Cowper's glands
(2) Rectal glands
(3) Perineal glands
(4) Prostate glands

పురుష కుందేలు అనుబంధ గ్రంథులలో ఈ గ్రంథుల స్రావాలు ప్రసేకంలోని మూత్ర అవశేషాన్ని మరియు యోనిలోని ఆమ్లత్వాన్ని తటస్థీకరిస్తాయి

(1) కౌపర్ గ్రంథులు
(2) పురీషనాళ గ్రంథులు
(3) మూలధార గ్రంథులు
(4) పౌరష గ్రంథులు

71. The ciliate which has peristomial cilia is

(1) Vorticella
(2) Ephelota
(3) Paramecium
(4) Acineta

పరిముఖ ప్రాంతములో శైలికలు కలిగియున్న ప్రోటోజోవా సిలియేట్ ఏది

(1) వర్టిసెల్లా
(2) ఎఫిలోటా
(3) పారమీషియమ్
(4) ఎసినేటా

Rough Work



www.sakshieducation.com

www.sakshieducation.com

**D**

72. The class of Mollusca with closed type of Blood vascular system is

(1) Pelecypoda (2) Cephalopoda (3) Scaphopoda (4) Gastropoda

సంవృత రకానికి చెందిన రక్త ప్రసరణ వ్యవస్థను కలిగి ఉండే మలస్కా విభాగం

(1) పెలిసిపొడా (2) సెఫలోపొడా (3) స్కాఫోపొడా (4) గ్యాస్ట్రోపొడా

---

73. Choose a pair of statements which are true about Gymnophiona

(A) Skin contains minute dermal scales

(B) Teeth are absent on both jaws

